# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



## సౌందర్యము కలిగి వివేకములేని రాజు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest; Alastair Paterson

ద  త్తత చేస  ుకు న్న  వారు: Lyn Doerksen

అనువాద  ము చేసినవారు: Paul Prabhakar P.

స  మర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2021 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతిగా ఉన్న సమూయేలు వృద్ధుడైనపుడు తన కుమారులను న్యాయాధిపతులుగా నియమించాడు. కాని వారు ధనాపేక్షతో లంచములు పుచ్చుకొని న్యాయమును త్రిప్పివేశారు.



వీరి దుష్టత్వమును బట్టి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఏదికావాలన్నా వారు ప్రజలదగ్గర లంచములు తీసుకొని పనులు చేసేవారు.



ఒక రోజున ఇశ్రాయేలీయుల పెద్దలందరూ సమూయేలు వద్దకు వచ్చి ఆ విషయాలను తెలియజేశారు.



వారు సమూయేలుతో నీవలె నీకుమారులు మంచి ప్రవర్తన కలిగినవారు కారు కనుక సకల జనుల మర్యాద చొప్పున న్యాయము తీర్చుటకు "మాకొక రాజును నియమించమని" అడిగారు.



వారి మాటలకు సమూయేలుకు కోపము వచ్చింది.
వారికి సర్వశక్తిమంతుడైన దేవుడే రాజుగా ఉండగా ఒక
రాజును మాకు నియమింపమని అడుగుతున్నారు.
ఆయన వారిని ఐగుప్తు బానిసత్వమునుండి విడిపించి,
సముద్రమును రెండుగా చీల్చి కాపాడాడు.


తాను వాగ్దానము
చేసిన దేశమును ఆయన
వారికి అనుగ్రహించాడు.

సమూయేలు దేవునికి ప్రార్థించగా దేవుడు సమూయేలుతో-
" వారు నిన్ను విసర్జింపలేదు గాని తమ్మును ఏలకుండ నన్నే
విసర్జించి అన్య దేవతలను ...



... పూజించి తాము చేయుచువచ్చిన పనులను జరిగించుచున్నారు గనుక వారు చెప్పిన మాట ప్రకారము వారికొక రాజును నియమించుము" అని చెప్పాడు.





తమ్మును ఏలబోవు రాజు
ఎలా ఉంటాడో ప్రజలకు
తెలియజేయమని
దేవుడు
సమూయేలుకు
చెప్పాడు. అప్పుడు
సమూయేలు
ఇశ్రాయేలీయులతో-
మిమ్మును ఏలబోవు
రాజు ఎట్టివాడనగా
అతడు మీ ధనమును
దోచుకుంటాడు, ...



... మీ పొలములలోను
మీ ద్రాక్షతోటలలోను
శ్రేష్టమైనవాటిని
తనకొరకు
తీసికొంటాడు,
మీ కుమారులను
తన సైన్యములో
ఉంచుకుంటాడు, మీ
కుమార్తెలను నివారిగా
పెట్టుకొంటాడు అని
వారితో చెప్పాడు.




అయినను వారు
సమూయేలు మాటను
వినక మాకు రాజును
నియమింపమని
అడిగారు.

దేవుడు సమూయేలును సౌలు అను బహు సౌందర్యముగల ఒక యౌవనుని దగ్గరకు నడిపించాడు.  అతడు చాలా ఎత్తయినవాడు మరియు సిగ్గరి.




సమూయేలు సౌలును చూచినపుడు
దేవుడు సమూయేలుతో–"నా ప్రజలను
ఏలబోవు రాజు ఇతడే"
అని చెప్పాడు.



సమూయేలు దేవునికి మాటకు
విధేయత చూపి సౌలును
రాజుగా అభిషేకించాడు.
సమూయేలు సౌలును
ప్రజలకు చూపించగా
జనులందరూ బొబ్బలు
పెట్టుచు-రాజు చిరంజీవి
యగుగాక అని
కేకలు వేశారు.

వెంటనే సౌలుకు గొప్ప పరీక్ష ఎదురైనది. అమ్మోనీయులు ఇశ్రాయేలు పట్టణమును చుట్టిముట్టి వారితో మీఅందరి కన్నులు ఊడదీస్తా మని ఇశ్రాయేలీయులను హేళన చేశారు.



ఎంతటి దుర్మార్గమైన ఆలోచన! ఈ వర్తమానము సౌలుకు చేరగానే సౌలు తన సైన్యముతో యుద్ధమునకు సిద్ధమయ్యాడు.





యుద్ధములో సౌలు అమ్మోనీయులను ఓడించి ఇశ్రాయేలీయులను కాపాడాడు. ఈ దినమున "దేవుడు మనకు రక్షణ కలుగజేశాడని ప్రజలతో చెప్పి సౌలు దేవుని మహిమపరచాడు."

ఆ దినమున దేవుడు సౌలుకు గొప్ప విజయాన్ని అనుగ్రహించాడు. కాని తరువాత సౌలు దేవునికి విధేయత చూపలేదు. ఫిలిష్తీయులు యుద్ధమునకు వచ్చినపుడు సౌలు దేవుని అనుమతి లేకుండా దహనబలి అర్పించాడు.



దహనబలిని సమూయేలు మాత్రమే అర్పించాలి సమూయేలు వచ్చేంతవరకు వేచియుండాలని సౌలుకు తెలుసు. కాని సౌలు  అవివేకముతో  దేవునికి అవిధేయత చూపి తానే దహనబలిని అర్పించాడు.



సమూయేలు వచ్చినపుడు అతడు సౌలుతో నీ దేవుడైన
యెహోవా నీకిచ్చిన ఆజ్ఞను గైకొనక నీవు అవివేకపు
పని చేసితివి కనుక నీ రాజ్యము నిలువదు"
అని చెప్పాడు.



తాను చేసినపని సౌలుకు చిన్న తప్పుగా కనిపించిఉండవచ్చు. కాని అతడు దేవునికి అవిధేయత చూపి చాలా పెద్ద తప్పు చేశాడు.



ఒక దినమున దేవుడు సౌలుతో దుష్టులైన అమాలేకీయులను పూర్తిగా నాశనము చేయమని ఆజ్ఞ ఇచ్చాడు,  కాని సౌలు



అమాలేకీయుల రాజైన అగగును బ్రదుకనిచ్చాడు.

సౌలు గొఱ్ఱెలలో మరియు పశువులలో శ్రేష్ఠమైన
వాటిని చంపకుండ
ఉండనిచ్చి, వీటిని దేవునికి
బలులను అర్పించుటకు



ఉండనిచ్చానని
సమూయేలుతో
చెప్పాడు.



అప్పుడు సమూయేలు సౌలుతో-
"బలులు అర్పించుట కంటె
ఆజ్ఞను గైకొనుట శ్రేష్ఠము, నీవు
దేవుని ఆజ్ఞను విసర్జించితివి
గనుక నీవు రాజుగా
ఉండకుండ దేవుడు నిన్ను
విసర్జించియున్నాడు"
అని చెప్పాడు.

అప్పుడు సౌలు సమూయేలుతో నేను పాపము చేశానని చెప్పి తన గురించి దేవునికి ప్రార్థించమని వేడుకొన్నాడు. కాని అప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. దేవునికి విధేయత చూపనందున తన మిగిలిన జీవితకాలమంతా సౌలు సంతోషములేకుండా గడిపాడు.



సౌందర్యము కలిగి వివేకములేని రాజు

ఈ కథను మనము బైబిలులో

1 సమూయేలు 8-16 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ   మనలను స ృష్టించిన అద ్భుతమై దేవుని గూర్చి
తెలియచేస ్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుస ుకోవాలని
కోరుకు ంటున్నా డ ు. దేవునిక తెలుసు మనము చెడుపనులు
చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు,
పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి
తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును
మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై
పరలో కమును, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి
నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న
నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు
యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విధముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16